

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 27 ఏప్రిల్ 2025 పేజీలు 8





- కరెంటు పోతే ఎప్పుడు వస్తుందో తెలియదు...?
- ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలు
- సమస్య పరిష్కారంలో విద్యుత్ అధికారుల మీనమేషాలు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** చిన్నగా చినుకురాలినా, గాలి వీచినా వెంటనే కరెంట్ కట్ వేసవి కాలం ప్రారంభం నుంచి తరచూ ఇదే సమస్య తలెత్తుతోంది. పట్టణం, పల్లె అన్న తేడాలు లేకుండా ఇదే సమస్య వేధిస్తోంది. దీనికి పరిష్కారం చూపడంలో సంబంధిత విద్యుత శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఫలితంగా ప్రజలకు ఉక్కపోత కష్టాలు తప్పడం లేదు. అసలే వేసవి కాలం. ఎండలు మండిపోతున్నాయి. ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి. ఫ్యాన్ కూలర్, ఏసీ లాంటివి తిరగందే ఇళ్లలో కూడా ఉండలేని స్థితి. ఇలాంటి పరిస్థితుల్లో అప్పుడప్పుడూ కరెంట్ కోతలు. దీంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉక్కపోత, ఎండవేడికి ప్రజలు విలవిలాడుతున్నారు. చిన్నపాటి వర్షాలకు, గాలులకు సైతం కరెంట్ కట్ చేస్తున్నారు. దీనికితోడు పగలు, రాత్రి అన్న తేడాలు లేకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. రాత్రి వేళ్లలో కరెంటు కోతతో సెల్‌ఫోన్ వెలుతురులో టార్చ్‌లైట్ వెలుగుల్లో పనులు చేసుకోవాల్సిన దుస్థితి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఎక్కువగా ఉంటున్నాయి. గ్రామాల్లో సాయంత్రం వేళల్లో వర్షం పడిందంటే చాలు ఆ రోజు రాత్రంతా కరెంటు కోతే ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. ఇక పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. నగరాల్లో కూలర్లు, ఏసీల వినియోగం పెరిగినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే లోడు ఎక్కువై ఫ్యూజులు పోతున్నాయని వెల్లడిస్తున్నారు. సమస్యలు తలెత్తకుండా అదనపు ట్రాన్సఫార్మర్స్ ఏర్పాటు చేస్తున్నామని సంబంధిత ఉన్నాతాధికారులు చెబుతున్నా.. సమస్యలు మాత్రం తొలగడం లేదు. దీంతో కరెంటు ఎప్పుడు ఉంటుందో..ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. జిల్లా కేంద్రంలో విద్యుత వినియోగం బాగా పెరిగింది. సాధారణం కంటే దాదాపు 30శాతం వరకు ఎక్కువ వినియోగం జరుగుతోంది. ఈక్రమంలోనే తరచూ విద్యుత సమస్యలు ఏర్పడుతున్నాయి. ట్రాన్సఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాం. కొన్ని చోట్ల ట్రాన్సఫార్మర్ల ఏర్పాటుకు స్థలాలు ఇబ్బందిగా మారాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో ట్రాన్సఫార్మర్లు ఉన్నా ఏర్పాటు చేయలేని పరిస్థితి. సమస్యలను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటాం అని విద్యుత్తు శాఖ అధికారులు తెలియజేశారు.

## లో ఓల్టేజ్ సమస్యలకు ఇక చెక్

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్,మేజర్ న్యూస్:** లో ఓల్టేజ్ సమస్యలు ఇక ఉండవని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల దగ్గర 3.29 కోట్ల రూపాయల తో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న లో ఓల్టేజ్ సమస్యల వలన విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని అందుకే వారి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ నూతనంగా 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా ఈ యొక్క విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతోలో ఓల్టేజ్ సమస్యలు తొలగిపోనున్నాయని ఆయనస్పష్టం చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, విద్యుత్ ఎస్ఇపివి రమేష్, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, రామాంజనేయులు, అంజద్, ఖాజా పాషా, చిన్న, జేసిఆర్, ప్రశాంత్, ప్రవీణ్ కుమార్, అధికారులు డిఇ లక్ష్మణ్ ఎడి మద్దిలేటి, ఎఇ నర్సిరెడ్డి, పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### - పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, విద్యా, మెరుగైన మౌలిక వసతులు అందించాలి - జిల్లా కలెక్టర్



**గద్వాల మేజర్ న్యూస్:** పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, విద్యా, మెరుగైన మౌలిక వసతులు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అంగన్వాడీ టీచర్‌లకు ఆదేశించారు. గట్టు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లలు, తల్లులు, బాలింతలకు అందుతున్న అంగన్వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పిల్లల బరువు, ఎత్తులను పరిశీలించి, మొబైల్ యాప్‌ను చెక్ చేశారు.పిల్లల పెరుగుదల పర్యవేక్షణను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన ఎత్తులు, బరువులు యాప్ లో నమోదు చేయాలని అంగన్‌వాడీ టీచర్‌ను ఆదేశించారు.పిల్లలను ఆంగ్లం అక్షరమాల, తెలుగు వర్ణమాలపై ప్రశ్నించారు.పిల్లలు బాగా చెప్పారు, వారి పునాది మరింత బలపడేందుకు ఇంకా మెరుగుపరచాలని అన్నారు. పోషన్ ట్రాకర్, ఎన్.హెచ్.టీ.ఎస్ యాప్‌లలో ఎప్పుడూ డేటాను అప్‌డేట్ చేసి,సరిగ్గా ఉండేలా చూసుకోవాలని అన్నారు. గర్భిణుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,నాణ్యమైన పౌష్టికాహారం, మెరుగైన మౌలిక వసతులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, అస్పిరేషన్ బ్లాక్ ఫెల్లో అఫ్జల్ అంగన్ వాడి టీచర్ వెంకట్రావమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల పూజలు



**మల్దకల్ మేజర్ న్యూస్:** నడిగడ్డలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఆది శిలాక్షేత్రమైన మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి నేతృత్వంలో ఆలయ అర్చకులు, వాల్మీకి పూజారులు భక్తులకు స్వామివారి అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కీర్తిశేషులు కుమ్మరి కంటయ్య కుమారుడు కుమ్మరి నరసింహులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదానం నిర్వహించిన కుమ్మరి నరసింహులుకు దేవస్థానం తరపున స్వామివారి శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు భక్తులు పాల్గొన్నారు.

## దేపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దేపల్లిలో 103ఇం దిరమ్మ ఇల్లతో నమూనా గ్రామం గా ఎంపికైన నేపథ్యంలో అక్కడ జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సందర్శించి పరిశీలించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చురుకుగా కొనసాగుతున్నాయి,ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య, నాయకులు దేపల్లి వెంకటేష్ గౌడ్,కొల్లూరు ఖాజామైనుద్దీన్, నవాజ్ రెడ్డి,నీల్యా నాయక్,రమేష్ గౌడ్,శ్రీహరి,రాజశేఖర్,ప్రేమ్ చంద్,మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ,చిర్ప సత్యం,కొల్లి నరసింహులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సౌకర్యం లేక బోర్ల దగ్గరికి బారులు తీరిన జనం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లోకుర్తి గ్రామ పంచాయతీ లోని గట్రెడ్డి పల్లి గ్రామంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో గ్రామంలో మంచినీళ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.మిషన్ భగీరథ నీరు సక్రమంగా రాకపోవడంతో ఒకవేళ వచ్చిన వాటిని ఔట్లెట్ చేసే ఆపరేటర్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో,పంచాయత్ సెక్రటరీ ని మరియు స్పెషల్ ఆఫీసర్ ని చాలా సార్లు గ్రామస్థులు కలిసి చెప్పగా,వారు నిధులు లేవని చెప్పారన్నారు.అధికారులు స్పందించి గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ముగ్గురు వ్యక్తులను బైండోవర్ చేసిన తహసీల్దార్ లక్ష్మి దేవి

**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గౌరీదేవిపల్లి గ్రామంలో ముగ్గురు వ్యక్తులు తరుచుగా వారి కుటుంబ విషయాల వల్ల గ్రామంలో గొడవలు పడుతూ ఎప్పుడు గ్రామంలో అలజడి న్యూసెన్స్ చేస్తున్నారని, కాగా నాలుగు రోజుల క్రితం కూడా చిన్న విషయానికి వారు పొరుగు వారితో గోడవపడటంతో వారి ఇరు వర్గాలపై కేసులు నమోదు చేయడం జరిగినది అని ఎస్ ఐ రజిత తెలిపారు. గత సంఘటన ల దృష్ట్యా మళ్ళీ ఇంకోసారి గొడవలు జరగకుండా సత్ప్రవార్తనతో ఉండాలని ఇరువర్గాలను రేవల్లి తహసీల్దార్ లక్ష్మి దేవి ముందు హాజరు పరిచి వారిని ఆరు నెలల వరకు ఒకరి జోలికి ఒకరు వెళ్ళకుండా ఉండేటట్టు బైండ్ఓవర్ చేయించడం జరిగినది. ఒకవేళ వారు ఆరు నెలల లోపు ఎవరైనా బైండ్ఓవర్ ను అతిక్రమిస్తే వారికి చట్ట పరంగా యాభై వేల రూపాయలు జరిమానా లేదా జైలు శిక్ష విధించబడుతుంది అని తెలిపారు.

## పలు గ్రామాలలో బిఆర్ఎస్ జెండా పండుగ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు ఈరోజు వరంగల్ లో నిర్వహిం చనున్న సందర్భంగా మండల పరిధిలోని పోమాల, అమ్మాపూర్, కొల్లూర, లింగంపల్లి, చెన్నారెడ్డిపల్లి, ఊరంచుతండా, దయాపంతులపల్లి, కొండాపూర్ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉదయం గులాబీ జెండా పండుగ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# మర్డర్ కేసులో వీడిన మిస్టరీ, నలుగురు నిందితులు అరెస్ట్

## - అక్రమ సంబంధమే హత్యకి కారణమని తేల్చిన పోలీసులు




**గద్వాల మేజర్ న్యూస్:** అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని సొంత భర్తను చంపాలని ప్రియుడి పై ఒత్తిడి చెయ్యగా మరో ఇద్దరు నిందితులకు డబ్బు ఆశ చూపి ప్రియురాలు భర్తను చంపించిన ప్రియుడు కేసును పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం తో చేధించారు. తేది 19-04-2025 రోజు మధ్యాహ్నం పిర్యాది వెంకటేష్ గౌడ్ పీల్డ్ అస్టెంట్ బస్సాపురం, గ్రామం గట్టు మండలం ఉపాధి హామీ పథకం క్రింద కేటీ దొడ్డి శివారులో హనుమప్ప గుట్ట దగ్గర ఇంకుడు గుంతల కొరకు పనులు చేసే దగ్గర మట్టి కుప్ప నుండి దుర్వాసన వచ్చి పరిశీలించగా గుర్తు తెలియని శవం గా కనిపిస్తుందని అనుమానం తో పిర్యాదు ఇవ్వగా కేటీ దొడ్డి పోలీస్ పోలీస్ వారు శవాన్ని పూడ్చి పెట్టినారని అనుమానంతో మట్టి తొలగించగా గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం బయట పడగ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చేత హత్య చేయబడినట్లు భావించి ఇట్టి విషయంలో కేటీ దొడ్డి పోలీస్లు కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం గద్వాల సీఐ నేరస్తలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. విచారణలో బాగంగా గంగనపల్లి గ్రామానికి చెందిన ఏ 1.శ్రీదేవి ఏ పద్మ కి మద్దెలబండ, గ్రామము, మల్దకల్ మండలానికి చెందిన కురువ నరసింహులు అలియాస్ ఉడతగాడు/మృతుడు తో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్యల గొడవల కారణంగా శ్రీదేవి తన తల్లి గ్రామం గంగనపల్లికి వచ్చి తన అమ్మ ఇంటి పక్కల గుడిసె వేసుకొని జీవిస్తున్నది. తన భర్త మృతుడు నర్సింలు అప్పుడప్పుడు తన భార్య దగ్గరికి వచ్చేవాడు. వారికి ఒక కుమారుడు 9 సంవత్సరాల వయసు కలదు. అదే గ్రామానికి చెందిన వరుసకు మామ అయిన ఏ 2/ కురువ అంజలప్ప తో ఒక సంవత్సరం నుండి పరిచయం ఏర్పడి వారి పరిచయం కాస్త అక్రమ సంబంధముకు దారి తీసింది. అట్టి విషయము తన భర్తకు తెలిసి వారిద్దరి మధ్యల గొడవలు ఏర్పడినవి. శ్రీదేవి అలియాస్ పద్మ తన భర్త నరసింహను అడ్డు తొలగించుకోవాలని తన ప్రియుడైన కురువ అంజలప్ప ను బలవంతము చేసి ఎలాగైనా తన భర్తను చంపమని పలుమార్లు చెప్పింది. అందుకు అంగీకరించిన ప్రియుడు కురువ అంజలప్ప తనకు గతం నుండి పరిచయం వున్న ఏ 3/గుంత గోవిందు బస్సాపూర్ గ్రామంకి చెందిన వ్యక్తి సంప్రదించి నీకు ఒక లక్ష రూపాయలు ఇస్తాను ఎలాగైనా నరసింహను చంపేయమని అడిగినాడు అందుకు అంగీకరించిన గోవిందు మృతుడు నరసింహతో స్నేహాన్ని ఏర్పర్చుకొని, సన్నిహితంగా మెలుగుతూ వచ్చాడు. అతడి పథకం ప్రకారం తేదీ 17-4-2025 రోజు సాయంత్రం మైల గడ్డ స్టేజిలో బెల్ట్ షాపు నందు రెండు క్వాటర్ బాటిల్స్ తీసుకొని మృతుడిని తన మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని ఇద్దరు కలిసి కేటి దొడ్డి మండల శివారులో గల హనుమప్పగుట్ట దగ్గరకు వెళ్ళినారు. బస్సాపూర్ గ్రామానికి చెందిన కూలీలు ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇంకుడు గుంతను తీసిన మట్టి దగ్గరికి వెళ్లి వెంట తెచ్చుకున్న రెండు క్వాటర్ బాటిల్ నుండి మృతుడు నరసింహ కు ఎక్కువ మోతాదులో మందు పోసి తాగించినాడు మద్యం మత్తులో ఉన్న నరసింహను చంపాలనే ఉద్దేశంతో, హనుమప్ప గుట్టకి దగ్గరగా పొలం వున్న వరుసకు మామ అయిన బసాపురం గ్రామానికి చెందిన ఏ 4/ఆంజనేయులు అలియాస్ పెద్ద దుబ్బన్న ను ఫోన్ ద్వారా పిలుచుకొని అతడికి 50,000/- డబ్బులు ఇస్తాను అని ఆశ చూపించినాడు. అప్పుడు ఏ 4/ఆంజనేయులు తలపట్టుకొనగా ఏ 3/గుంత గోవిందు తన వెంట తెచ్చుకున్న పదునైన కత్తితో గొంతులో పొడిచి మృతుడిని చంపినాడు అక్కడే ఉపాధి హామీ పథకం లో భాగంగా తీసిన మట్టిని ఇద్దరు కలిసి మృతుడి పై చేతులతో దొబ్బి పూడ్చినారు. టి.శ్రీనివాస రావు, ఐపీఎస్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జోగులాంబ గద్వాల జిల్లా వారి ఆదేశాల మేరకు, వై.మొగిలయ్య, డిఎస్పి గద్వాల స్వీయ పర్యవేక్షణలో టంగుటూరి శ్రీను సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గద్వాల్ మరియు బి.శ్రీనివాసులు ఎస్సై కెటి. దొడ్డి ఆద్వర్యంలో ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, ఇతర సాంకేతిక మరియు నైపుణ్యం ఆదారంగా నిందితులను గుర్తించి నమ్మదగిన సమాచారం రాగ మైలగడ్డ స్టేజ్ దగ్గర 7 గంటలకు పట్టుకొని వారిని అరెస్టు చేసి ఈ కేసును ఛేదించడం లో ప్రతిభ చూపిన సిబ్బంది రంజిత్ కుమార్ హెచ్ సి -1906, రజిని బాబు పీసీ 1214, మహబూబ్ పాషా పీసీ 2228, రమేష్ పీసీ 735 లను జిల్లా ఎస్పి ప్రత్యేకంగా క్యాష్ రివార్డ్తో అభిన%శీ%ధించారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి మహోత్సవం



**లింగాల ,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని బొడ్రాయి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుడారంలో రేణుక తల్లి అమ్మవారిని ప్రతిష్టించి వారం రోజుల మహోత్సవాన్ని శక్తి పూజారి చంద్రకంటి బైండ్ల గిరి ఆధ్వర్యంలో సాంప్రదాయ రీతిలో ,భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం నాలుగో రోజు సాయంత్రం గుడారం నుంచి రేణుక ఎల్లమ్మ తల్లి తో పాటు ఇతర దేవతమూర్తుల ప్రతిమలను భక్తులు గంగా స్నానానికి తరలించారు. అందంగా అలంకరించిన రేణుక ఎల్లమ్మ తల్లి కుండలను తలపై ధరించి ఊరేగింపుగా జమటిక నాధులు, డప్పు చప్పుల మధ్య శక్తి పూజారి బైండ్ల గిరి ఆధ్వర్యంలో బృందం ప్రదర్శించిన ఆటపాటలు, సాంప్రదాయ శివసత్తుల నృత్యాలు, మహిళల బొడ్డెమ్మలు ,యువకుల కోలాటాలు, భక్తి గీతాలు మధ్య ప్రధాన వీధుల గుండా సాగిన గంగా స్నానపు ఊరేగింపు అందరిని అలరించాయి. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని భక్తులు రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకుంటూ భక్తులూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. మంగళవారం ముగిసే ఈ వేడుకల్లో భాగంగా అనాదిగా వస్తున్న సాంప్రదాయాల ప్రకారం ప్రతిరోజు రాత్రి వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు పూజారి బైండ్ల గిరి తెలిపారు.

## ఆర్మీ జవాన్గా ఎంపికైన రవియాదవ్ : సన్మానించిన టీడీపీ నేత రాములు యాదవ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామానికి చెందిన రవి యాదవ్ ఇటీవల విడుదలైన ఫలితాలలో ఆర్మీ జవాన్ గా సెలెక్ట్ అయ్యాడు. అయితే శనివారం రోజు శిక్షణ పొందడానికి బెంగళూరు వెళుతున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరపున ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్లమెంటు హడక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించి ,ఆర్మీ జవాన్ కు మిఠాయిలు పంచిపెట్టారు.ఈసందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ దేశ సేవ కోసం తమ ప్రాణం కూడా లెక్క చేయకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఆర్మీ లో ఎంపికైనందుకు అభినందించారు.దేశ సేవ చేయడానికి పంపించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.దేశాన్ని రక్షించుకోవడానికి యువత ధైర్యంగా ముందుకు వచ్చి ,మనదేశం ను మనం కాపాడుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంటు హాఢక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్, గోపాల్ యాదవ్ ,విరన్న ,తల్లి వెంకటమ్మ, తండ్రి వేంకటప్ప, రఘు ,వేంకటేశ్ ,వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం, మతోన్మాదాలను తరిమికొట్టాలి -టీఎస్ యుటిఎఫ్




**పాలమూరు మేజర్ న్యూస్ :** దేశంలో ఉగ్రవాదం మతోన్మాదాలను తరిమికొట్టాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్ వెంకటేష్ అన్నారు. ఏప్రిల్ 22న కాశ్మీర్లోని పెహల్గం టూరిస్ట్ ప్రాంతంలో అమాయకులైన టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి 27 మంది టూరిస్టులను చంపివేయడం చాలా హేయమైన చర్య అని, ఈ ఉగ్రదాడిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలని, ఉగ్రదాడులను ఆపాలని, భద్రత కట్టుదిట్టం చేయాలని, మతోన్మాదాన్ని ప్రేరేపించే సంస్థలని- వ్యక్తులని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో న్యూ టౌన్ నుండి ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించి,నిరసన చేపట్టారు. సంఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని ఉగ్రవాదం నశించే విధంగా ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎన్.కిష్టయ్య, జిల్లా నాయకులు పి.ఉమాదేవి,ఆర్.నర్సింలు,జిల్లా కోశాధికారి వి.భాస్కర్, మన్యం, వేణుగోపాల్, అజయ్, హేమంత్ కుమార్, వెంకటయ్య ,సుదర్శన్, జయంతి, ఖాదరయ్య, అర్చన, శ్రీనివాసులు, శ్రీను, కె.శివరాజ్,వివిధ మండలాల అధ్యక్షువ,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** వరి కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ కోరారు. ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి, పెద్దాపూర్, కంసాన్ పల్లి, తాడూర్, పెనిమిల్ల గ్రామలాలో (ఐకేపీ) మండల సమైక్య, గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం(యాసంగి) కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు ఈసందర్భంగా వారూ మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర, బోనస్లను పొందాలనిఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల వెన్నంటే ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మామిళ్ళపల్లి దేవస్థానం కమిటీ చైర్మన్ నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహ రెడ్డి, ఏపీఎం తిరుపతయ్య, ఏవో రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాత్లావత్ కృష్ణ, రమేష్ రెడ్డి, దేవస్థానం కమిటీ డైరెక్టర్లు, స్వరూప, గణేష్ గౌడ్, శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచి లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ పానం సైదులు సామ వెంకటేష్ శేఖర్ మహిళ సంఘము సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అయా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ఛలో వరంగల్

### - మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రాజకీయాలు,సిద్ధాంతాలు పక్కనపెట్టి,60 ఏండ్ల తెలంగాణ కళని సాకారం చేసిన %దీ=ా% పార్టీ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివెళదాం.. బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కెసిఆర్ స్థాపించిన పార్టీ అన్ని సందర్భాల్లో తెలంగాణ ప్రజలకు గుండె ధైర్యాన్ని ఇచ్చింది అని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు, %దీ=ా% పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 24 ఏళ్లపాటు ఎన్నో పోరాటాలు చేసి స్వరాష్ట్రం సాధించి ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వంలో ఉండి తెలంగాణను అభివృద్ధిచేసి 25వ వార్షికోత్సవంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న పార్టీ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు, ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మాట వినాలని.. ఆయన మాట వింటే గుండె నిండా ధైర్యం వస్తదని ప్రజలు ఎదురుచూస్తున్నారు అని అన్నారు దేశ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే మహాసభగా నిలుస్తుంది అని అన్నారు. ఏప్రిల్ 27న నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ వార్డుల్లో పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ గులాబీ జెండాలు ఎగురవేసి బయలుదేరాలి అని సూచించారు, ఆరోజు సాయంత్రం 4.30 గంటలకు కేసీఆర్ మహాసభ ప్రాంగణానికి చేరుకుంటారు అని సాయంత్రం 5.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది. ఈ సమయం కంటే ముందుగానే ఇక్కడికి చేరుకోవాలి సూచించారు,

## రాజ్యాంగ ఫలాలను ప్రజలకు అందించడమే పార్టీ లక్ష్యం

### - కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాజ్యాంగ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ, గాంధీ శాంతి సందేశం గడప గడపకు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించారు, గ్రామంలోని కార్యకర్తలతో కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావుపూలే విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఏ విధంగా అణిచి చేస్తున్నారో ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాల్ రాజు, నాయకులు జైపాల్ రెడ్డి, నంబి ఇస్తారీ, వెంకటేశ్వర్లు, సంతోష్, మావిళ్ళ పల్లి వంశీ, బండి సుదర్శన్, కంచ ఆంజనేయులు, ఐలేను, పరమేశ్, కిరణ్, శంకర్, శంకర్ తదితరులు ఉన్నారు.

## జిల్లాను మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరి రహిత రూపొందించాలి

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి పాపిరెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మానవ అక్రమ రవాణ వెట్టిచాకిరి నిర్మూలనకు అన్ని శాఖలు పరస్పర సహకారం,సమన్వయంతో పని చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పాపి రెడ్డి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార ఆదేశాల ననుసరించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు మానవ అక్రమ రవాణా,వెట్టి చాకిరి నిర్మూలన పై నిర్వహించిన అవగాహన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.పాపి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి,, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి డి. ఇందిర లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారుఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లానుమానవ అక్రమ రవాణా,వెట్టి చాకిరి రహిత జిల్లా గా రూపొందించాలని అన్నారు.మానవ అక్రమ రవాణా, వెట్టి చాకిరి నేరం అన్నారు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తుందని తెలిపారు చిన్న పిల్లలు, మహిళల మానవ అక్రమ రవాణా గుర్తించేందుకు,ఇటువంటి సంఘటనలు. జరుగకుండా ముందు జాగ్రత్త లు తీసుకోవాలని, సమస్య వచ్చినట్లయితే ఏ విధంగా చట్ట పరంగా చర్యలు తీసుకోవాల్సిన విషయాలపై శిక్షణలో తెలుసుకోవాలని సూచించారు.సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న చట్టాలు క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేసే విధంగా కార్యాచరణ తో సిద్ధంగా ఉండాలని సూచించారు ఎస్.పి డి.జానకి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ముఖ్యంగా టీనేజ్ అమ్మాయిలు ఎక్కువ శాతం జరుగుతుందని, చిన్నపిల్లలు ఎక్కడ తప్పిపోతే బస్ స్టేషన్ లేదా రైల్వే స్టేషన్ లో వాళ్లు ఎక్కడో ఒకచోట ట్రేస్ అవుతున్నారని, కాని టీనేజ్ పిల్లలు కనిపించకపోతే ట్రేస్ చేయడం చాలా కష్టం అని, వారు ఎక్కడ ఉన్నారో, ఏమి అయ్యారో తెలుసుకోవడం కొన్ని సందర్భాల్లో ట్రేస్ చేయడం సులభం కాదని. తక్కువ వయస్సు అమ్మాయిలను ఎక్కువ వయసు ఉన్న వారికి ఇచ్చి పెళ్లి చేస్తుంటారని, వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత సమాజం లోని ప్రతి పౌరుని పై ఉందని అన్నారు చిన్నపిల్లలు తప్పిపోయినప్పుడు కొందరు వారిని చెడు మార్గాన్ని ఎంచుకుని తీవ్రవాద సంస్థలలో చేర్పించడం వంటివి కొన్ని చోట్లా జరుగుతుంటాయని, మహిళలు, అమ్మాయిలు ఎక్కడైనా కనిపిస్తే సున్నితంగా వ్యవహరించాలని, రాష్ట్రాల నుండి ఇక్కడికి పని చేసేందుకు వచ్చే లేబర్ ను వెట్టి చాకిరి చేయించుకోవడం, వారిని సరిగా చూసుకోకపోవడం వంటి వాటిని గుర్తించాలని. అన్ని శాఖల సమన్వయంతో పని చేసినప్పుడు సమస్యలను ఎదుర్కోగలమని, అనుకున్నది సాధించగలమని అన్నారు. అందరికీ అవగాహన అవసరం అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులకు తమ వంతుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎన్.చంద్రశేఖర్ గౌడ్, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. కృష్ణ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఎన్జీవో) జోబి ఏసుదాస్, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## పూలే అంబేద్కర్లు ఆధునిక భారత నిర్మాతలు

### - మనువాదం పై మహోద్యమమే నేటితరం కర్తవ్యం - కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మహాత్మా జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు తుది శ్వాస వరకు మనువాదానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించారని వారే మన ఆధునిక భారతావని నిర్మాతలని వారు చూపిన మార్గములో నేటితరం మనువాదంపై మహోద్యమం చేపట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. శనివారం కల్వకుర్తిలో టీఎస్ యుటిఎఫ్ భవన్ లో కేవిపిఎస్ టిఎస్ యుటిఎఫ్ సిఐటియు ఐద్వా ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ ఆలోచనలు సమకాలీన పరిస్థితులు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు, కెవిపిఎస్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు సెమినార్ కు అధ్యక్షత వహించారు, ప్రధాన వక్తగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ లాంటి మహనీయులను భారత దేశంలో ఒక కులానికి పరిమితం చేయటం ద్వారా వారిని అవమానిస్తున్నారని ఆధునిక భారతానికి నిర్మాతలు అనే విషయాన్ని నేటితరం మర్చిపోతుందన్నారు, వేల సంవత్సరాల మనుస్మృతి శూద్రులకు విద్యను నిషేధిస్తే, పూలే దంపతులు అందరికీ విద్య కోసం తుది శ్వాస వరకు కృషి చేశారని చెప్పారు, మహిళా సమానత్వం కోసం నాటి ఆటవిక సమాజాన్ని నాగరిక సమాజంగా మార్చారని కొనియాడారు, మనువాద సంస్కృతిపై పూలే నడిపిన ఉద్యమాలు సంస్కరణలు భారతదేశం నేటి స్థితికి చేరిందన్నారు, మెజారిటీ ప్రజల కోసం నాడు పూలే నడిపిన ఉద్యమాలు ముఖ్య భూమిక పోషించాయన్నారు, వితంతువులకు శరణాలయాలు శూద్రులు అస్పృశ్యులకు పాఠశాల నెలకొల్పడం వంటి కార్యక్రమాలతో పాటు సత్యశోధకు సమాజ్ ను స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారని చెప్పారు, నేడు కేంద్ర బీజేపీ సర్కార్ విధానాల వల్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందన్నారు, దేశంలో పౌరులందరికీ హక్కులు కల్పించిన రాజ్యాంగమే కనుమరుగ అయ్యే ప్రమాదం ఉందన్నారు, ప్రజ స్వామ్య దేశాన్ని మతరాజ్యంగా మార్చే కుట్రలు చేస్తున్నారని దీంతో అట్టడుగు వర్గాలకు హక్కులు ఉండవన్నారు, భారత రాజ్యాంగం భారతదేశ ప్రజలందరికీ గుండెకాయ లాంటిదని దాన్ని రక్షించుకోవడం నేటి తరం కర్తవ్యం కావాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఏ, చిన్నయ్య, ఆంజనేయులు, అంతటి కాశన్న, కొండ్రగుంట వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, స్వాతి, బాలమణి, బాలరాజు, నెహ్రూ, బొల్లె జగన్ తదితరులు ఉన్నారు.

## పోరాట ఫలితమే ఉపాధి కూలీల పెండింగ్ డబ్బులు విడుదల

### - వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్



**పాలమూరు మేజర్ న్యూస్:** పోరాట ఫలితంగానే ఉపాధి కూలీల పెండింగ్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. ఉపాధి కూలీల సమస్యలపై చేసిన పోరాట వివరాలను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూలీల మూడు నెలల పెండింగ్ కూలి డబ్బులను 237 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం జనవరి నుండి మార్చి వరకు మాత్రమే వచ్చా యని, ఈ ఏడాది ఏప్రిల్ నెల డబ్బులు ఇంకా విడుదల చేయలేదని తెలిపారు. ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల 4 నెలల పెండింగ్ వేతనాలు కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలకు వారానికి ఒక్కసారి కచ్చితంగా వారి డబ్బులు వేయాలని కోరారు. పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, మంచినీరు, టెంట్, మెడికల్ కిట్, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, 200 పని దినాలకు పెంచాలని, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఇస్తున్న సన్న బియ్యం తో పాటు ప్రతి పేదవారికి తొమ్మిది రకాల సరుకులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. విడుదలైన కూలి డబ్బులు వెంటనే కూలీల ఖాతాల్లో జమ చేయాలని, లేని ఎడల వ్యవసాయ కూలీలతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## పహల్గం ఉగ్రవాద దాడులను నిరసిస్తూ కోవొత్తుల ర్యాలీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోఆల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆజాద్ నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పాకిస్తాన్ మతోన్మాదులను శిక్షించాలి, భారత్ మాతాకీ జై,భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి, దేశ ప్రధాని మోది వెంబడి మేము ఉన్నామని నినాదాలు చేస్తూ, మొన్న పహల్గాం కాశ్మీర్లో భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన మన భారతీయులకు కొవ్వొత్తులతో సంతాపము తెలిపి వారి ఆత్మ శాంతి చేకూరాలని, రెండు నిమిషాలు మౌనం పాటించారు,పాకిస్తాన్ ముష్కరులను వెంబడి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , భారతీయుల ఐక్యతను పాకిస్తానీలు అవకాశం గా తీసుకోవడం హేయమైన చర్యగా అభివర్ణిస్తూ, అందరూ ఏకమై ప్రభుత్వానికి అండగా నిలిచి, వారిని వెంటనే శిక్షించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, అన్ని సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, సంఘ పెద్దలు వి రవికుమార్, నాగరాజ్, బిలకంటి శ్రీనివాస్, తాన్సింగ్,రఘు ప్రసన్నభట్, నూర్ పాషా, నరేష్ సంతోష్, లక్ష్మణ్, రవి, ఆర్ కె నసీర్, రౌఫ్, పవన్, కిరణ్,రంజిత్, ఆల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమానిటి సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తిపట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో శనివారం హ్యూమానిటీ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం, ఎంపీడీవో వెంకట్రాములు, తహసిల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై హ్యూమానిటి సొసైటీ సభ్యులను అభినందించారు, మానవతా అదృకృథంతో స్వచ్ఛంద సేవ సంస్థలు ఇలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్లు రాఘవేందర్, అనిత, ఆర్ ఐ రఫూఫ్, కల్వకుర్తి టీఎన్జీవో యూనిట్ అధ్యక్షులు ఏ సురేష్, కార్యదర్శి ప్రమోద్, హ్యూమానిటీ సొసైటీ సభ్యులు ఉన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియ ముమ్మరంగా సాగుతుంది. శనివారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభించారు, మార్చాల గ్రామపంచాయతీలో 65 ఇందిరమ్మ ఇండ్ల జాబితాను పరిశీలించడం జరిగిందని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు, నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఎవరు ఆధర్య పడాల్సిన అవసరం లేదన్నారు, ఈ కార్యక్రమంలో మండల పర్యవేక్షకులు విజయభాస్కర్, సీనియర్ సహాయకులు ఫిరోజ్ ఖాన్, జూనియర్ సహాయకులు ఏ, రాఘవేందర్ పంచాయతీ కార్యదర్శి బిరమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో క్రికెట్ ఏపీఎల్ సీజన్ 2 ప్రారంభం



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలో శనివారం ఏపీఎల్ సీజన్ 2 క్రికెట్ పోటీలను అట్టహాసంగా నిర్వాహకులు, టోర్నమెంట్ స్పాన్సర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖాజా మైనొద్దీన్ లు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పహల్గామ్ లో టెర్రరిస్టుల దాడిలో మరణించిన వారికి మౌనం పాటించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## కెసిఆర్ సభను విజయవంతం చేద్దాం

### - బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య



**కోయిలకొండ. మేజర్ న్యూస్ :** ఈనెల 27న వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే కెసిఆర్ సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించే రజోత్సవ బహిరంగ సభ ను విజయవంతం చేసేందుకు మండలంలోని ప్రతి కార్యకర్త తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు విజయభాస్కర్ రెడ్డి. మాజీ కో ఆప్షన్ నెంబర్ కాజా మైన్ ఉద్దీన్. ఉపాధ్యక్షులు రాజా వర్ధన్ రెడ్డి. పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ షమీం. నారాయణ గౌడ్. భీమ్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. ఆంజనేయులు. నాగేష్ నాజూమ్. లక్ష్మీనారాయణ గౌడ్. భీమయ్య. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో అన్ని భూ సమస్యలకు పరిష్కారం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** భూమికి సంబంధించిన అన్ని సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా లభిస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నగరపాలక పరిధి లోని యుబి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనందరికీ అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. భూ భారతి చట్టం తో రికార్డుల్లో చిన్న చిన్న ఇబ్బందులు, పొరపాట్లు ఉన్నా, విస్తీర్ణంలో గాని, తమ పేరులో గాని, వారసత్వం విషయంలో గాని ఏవైనా ఇబ్బందులు ఉంటే తహసీల్దార్ ఆఫీస్ కు పోయి సరి చేసుకోవచ్చు అని ఆయన సూచించారు. ధరణి వల్ల తప్పులు జరిగాయని, అందుకే మళ్ళీ ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు నష్టపోరాదని 14 నెలలు శ్రమించి, రైతులకు మేలు చేసే విధంగా భూ భారతి చట్టం తెచ్చామని ఆయన స్పష్టం చేశారు. రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గతంలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఆలోచన ఎవరికి రాలేదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆలోచన చేసి రైతుల నుంచి సేకరించిన సన్న వడ్లు మిల్లింగ్ చేసి ప్రతి పేద కుటుంబానికి కూడా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమి పై హక్కులు సంక్రమిస్తే తహశీల్దార్ విచారణ చేసి హక్కుల రికార్డు లో మ్యుటేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు.నిర్ణీత వ్యవధిలో తహశీల్దార్ మ్యుటేషన్ చెయ్యక పోతే ఆటో మేటిక్ గా జరిగి పోతుందని అన్నారు. సివిల్ లేదా రెవెన్యూ కోర్టు తీర్పు , లోక్ ఆదాలత్ అవార్డు, అసైన్మెంట్ పట్టా ,38 ఈ సర్టిఫికెట్, 13బి సర్టిఫికెట్, ఓ.అర్.సి., సీల్ సర్టిఫికెట్ మొదలగు వాటి ద్వారా హక్కులు సంక్రమిస్తే అర్.డి. ఓ కు దరఖాస్తు చేసుకుంటే హక్కుల రికార్డు లో మార్పులు చేసి పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు..ప్రతి భూ కమ తానికి భూదార్ కార్డ్ జారీ చేయనున్నట్లు తెలిపారు. భవి ష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, అదనపు జిల్లా కలెక్టర్లు మోహన్ రావు,శివేంద్ర ప్రతాప్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్ నాయకులు బుద్దారం డిఆర్డీవో నర్సింహులు, ఆర్డీవో నవీన్, తహసీల్దార్ ఘన్సీరాం తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** వరి కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి, పెద్దాపూర్, కంసాన్ పల్లి, తాడూర్, పెనిమిల్ల గ్రామలాలో (ఐకేపీ) మండల సమైక్య, గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం(యాసంగి) కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నేతలతో కలిసి శని వారం వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వంకల్పించిన మద్దతు ధర, బోనస్లను పొందాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల వెన్నంటే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి దేవస్థానం కమిటీ చైర్మన్ నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహ రెడ్డి, ఏపీఎం తిరుపతయ్య, ఏవో రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాత్లావత్ కృష్ణ, రమేష్ రెడ్డి, దేవస్థానం కమిటీ డైరెక్టర్లు, స్వరూప, గణేష్ గౌడ్, శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచి లక్ష్మీనారాయణ, మహిళ సంఘము సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అయా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్లో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన నల్లమల గిరిజన బాలిక

### - పద్మన్నపల్లి నేనావత్ ఈశాని ఎంపీసీలో వెయ్యికి 994 మార్కులు

### - ఒకే కుటుంబంలోని ముగ్గురు అమ్మాయిలు చదువులో రాణించడం స్ఫూర్తిదాయకం



**లింగాల ,మేజర్ న్యూస్:** పేద కుటుంబంలో పుట్టిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అమ్మాయిలు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాలలోకి వెళితే నల్లమల్ల గిరిజన ప్రాంతంలోని మారుమూల గ్రామానికి చెందిన గిరిజన బాలిక నేనావతి ఈషాని ఇంటర్మీడియట్లో 1000 కి 994 సాధించి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. పద్మన్నపల్లి గ్రామానికి చెందిన లంబాడ గిరిజనుడైన నేనావత్ రాజు చాందీ భాయ్ దంపతుల మూడవ కూతురైన ఈశాని నాలుగో తరగతి వరకు లింగాలలోని ప్రైవేట్ పాఠశాలలో, ఐదు నుండి ఏడవ తరగతులు టి టి డబ్ల్యూ ఆర్ బాలికల గురుకుల పాఠశాల వనపర్తి, 8 నుండి 10 తరగతులు గురుకులం కరీంనగర్, ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య మాదాపూర్ లో ఎంపీసీ గ్రూపులో విద్యనభ్యసించితూ ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 కి 994 సాధించి మెరుగైన రీతిలో రాణించి తన ప్రతిభ చాటుకుంది. అదేవిధంగా జేఈఈ మెయిన్స్‌లో ఎస్టీ కేటగిరిలో 1211 ర్యాంకు సాధించి సత్తా చాటుకుంది. తనకు ముగ్గురు అమ్మాయిలేనని మొదటి కూతురు త్రివేణి ఝూర?ండ్ లో బీటెక్ పూర్తి చేసి బెంగళూరులో ఉన్నతమైన ఉద్యోగం వచ్చిన రాజీనామా చేసి యుపిఎస్సి ద్వారా సివిల్స్ సాధనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. రెండవ కూతురు చందన సిరిసిల్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ ప్రథమ సంవత్సరం పూర్తి చదువుతుంది. మూడో కూతురు ఈశాని అక్కల మార్గదర్శకంలో చదివి ఇంటర్మీడియట్ లో స్టేట్ సెకండ్ ర్యాంకు పొందింది. తమను చదివించడానికి అహర్నిశలు కష్టపడుతున్న తల్లిదండ్రుల నమ్మకాన్ని కొమ్ము చేయకుండా వారు చదువులో రాణించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను వ్యతిరేకించండి



**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను అమలు చేస్తూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని టి యు సి ఐ జిల్లా కోశాధికారి సి. రాజు, సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి కే రాజన్న లు ఆందోళన చెందారు. శనివారం అమరచింత మున్సిపాలిటీ లోని మార్క్స్ భవనంలో రాబోయే మేడే పిలుపు లో భాగంగా టి యు సి ఐ ఆధ్వర్యంలో 139వ మే డే ఉత్సవ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులు ఉన్నారని, కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత, వేతనాలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని వారు తెలిపారు. 40 కోట్ల శ్రమ జీవులకు సరిపడ్డ వేతనాలు, జీవన భద్రత లేకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి అమలు చేస్తున్నారని తెలిపారు. కార్మిక చట్టాలను అణచివేస్తూ కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా కార్మికులకు నష్టదాయం కలిగించేటట్లు చట్టాలను తెచ్చి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని వారు ఆరోపించారు. మే డే స్ఫూర్తితో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులైజేషన్ కొరకు కార్మికులందరూ ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కోసం ఉద్యోగ, సామాజిక భద్రత కోసం కార్మికులందరూ పోరాటం చేయాలని వారు కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, పని గంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ 139 వ మేడేను జరుపుకోవాలని రాజు, కే. రాజన్న కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు సామెల్, భక్తరాజ్, కురుమన్న, ఏసన్న, ఆనంద్, జిలాని, జగదీష్, తాజు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో రైతుల భూ సమస్యలు పరిష్కారం : అదనపు కలెక్టర్ అమరేందర్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతితో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ తెలిపారు. శనివారం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో తహసిల్దార్ ఇబ్రహీం ఆధ్వర్యంలో భూభారతి అవగాహన సదస్సు నిర్వహించారు, అదనపు కలెక్టర్ అమరేందర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ధరణితో రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి చట్టానికి శ్రీకారం చుట్టారని అదనపు కలెక్టర్ తెలిపారు, భూ భారతి చట్టం పై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు, రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని వెంటనే పరిష్కారం అవుతాయన్నారు, తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే భూ భారతి 2025 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చినట్లు అదనపు కలెక్టర్ అమరేందర్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీను నాయక్, తహసిల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో వెంకట్రాములు, మండల వ్యవసాయ అధికారి సురేష్, డిప్యూటీ తహసిల్దార్లు అనిత, రాఘవేందర్, నాయకులు అశోక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, భీమ్లా నాయక్, భూపాల్ రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

## వేసవి బడి



**కృష్ణ మేజర్ న్యూస్ :** వేసవి సెలవుల నేపథ్యంలో మండలం లోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ పర్యవేక్షణలో శనివారం వేసవి బడిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల కోరిక మేరకు , జిల్లా విద్యాశాఖ సూచనలతో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు వేసవి బడిని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఇద్దరు వాలంటీర్లను నియమించి విద్యార్థులు తెలుగు, ఆంగ్లం చదవడం ,రాయడం చేతి వ్రాత, గణితం,చతుర్వేద ప్రక్రియల సాధనతో పాటు డ్రాయింగ్, పెయింటింగ్, విద్యార్థులోసామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించేం దుకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా సుమారు 40 రోజుల సమయాన్ని ఈ వేసవి బడిని సద్వినియోగం చేసుకోవాలని సూచనలు, సలహాలు సూచించారు.ఎండలు అధికంగా ఉండటం వల్ల విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్,వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగారెడ్డి పల్లి గ్రామంలో ముదిరాజుల కుటుంబ సర్వే



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో ముదిరాజుల మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ముదిరాజ్ సమావేశం నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా ముదిరాజ్ కుటుంబ సర్వే పండుగ సాయన్న 100 రూపాయల చందా మరియు ముదిరాజ్ క్యాలెండర్ ఇంటింటికి ఇవ్వడం జరిగినది.ఇట్టి సమావేశానికి మండల అధ్యక్షులు కావలి మొగులప్ప ,ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకట్ రాములు, గ్రామ అధ్యక్షులు ఎన్ అశోక్ మాణికప్ప ఆనంద్ వెంకటప్ప శామప్ప ముదిరాజ్ మహిళా సోదరులు ఇట్టి సమావేశంలో పాల్గొన్నారు.అధ్యక్షులు మాట్లాడుతూ ముదిరాజుల కుటుంబ సర్వే లింగారెడ్డిపల్లి గ్రామంలో 52 కుటుంబాలు సర్వే నిర్వహించడం జరిగినది. వారి యొక్క కుటుంబాలలో సామాజిక న్యాయం ఉద్యోగ భద్రత వాళ్ల యొక్క స్థితిగతులు వాళ్ళ యొక్క చదువు ఈ మొత్తం సర్వే ద్వారా తెలియడం మరియు తద్వారా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఏమి చేస్తే బాగుపడతారని ఆలోచిస్తూ, వచ్చే స్థానిక సంస్థల్లో ముదిరాజులకే పట్టం కట్టాలని సూచిస్తూ, ఇకనుంచి పుట్టే పిల్లలకు పేరు చివర ముదిరాజ్ అని ,ఆధార్లో నమోదు చేయాలి అని తెలిపారు.ముదిరాజ్ పిల్లలను ప్రతి ఒక్కరిని ఉన్నత విద్య చదివించాలని కోరారు.

# నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో గుర్తించిన ప్రాంతాలలో టీజీఎండిసి ద్వారా నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యా%శీ%డ్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేశారు. మాగనూర్ మండలం అడవి సత్యవార్ కు చెందిన నలుగురు రైతులు, వర్కూర్ కు చెందిన మరో రైతు తమ పట్టా భూముల నుంచి ఇసుకను తొలగించాలని దరఖాస్తు చేసుకోగా శనివారం నాటి సమావేశంలో ఆ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల శాఖ, సర్వే ల్యాండ్, నీటి పారుదల,వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు,అభిప్రాయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మైనింగ్ ఏడి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలన్ని సరిగ్గా ఉన్నాయని, దరఖాస్తుదారుల పట్టా భూముల నుంచి ఇసుక తొలగించేందుకు అనుమతులు ఇవ్వ వచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు రిపోర్టుల ఆధారంగా అనుమతికి కలెక్టర్ అంగీకారం తెలిపారు. అయితే టీజీఎండీసి ద్వారా ఆయా భూములలో ఉన్న ఇసుకను తరలించేందుకు ఎన్ని వాహనాలు అవసరమవుతాయని, ఎన్ని రోజుల సమయం పడుతుందని,రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించ వచ్చని అధికారులతో చర్చించారు. ఇసుక తరలించే ప్రాంతాలలో సీసీ కెమెరాలు, వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అయితే రెవిన్యూ, నీటిపారుదల శాఖ, పంచాయతీ కార్యదర్శులతో కలిపి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటుచేసి ఇసుక తరలింపు పై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ రీచ్ ల నుంచి రాత్రి వేళలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా నిఘా పెట్టాలని మగనూరు ఎస్.ఐ. ని ఆదేశించారు. రెవెన్యూ అధికారితో కలిసి ఇసుక రీచ్ లను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీవో రామచందర్ నాయక్, డి.ఎస్.పి. నల్లపు లింగయ్య, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్, ఆర్టీవో మేఘా గాంధీ, టీజీఎండిసి అధికారి రంగారెడ్డి,నీటిపారుదల శాఖ జిల్లా అధికారి, జిల్లాకు చెందిన తహసిల్దార్లు, సిఐలు,ఎస్.ఐ. లు, కలెక్టరేట్ లోని సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల్లో ప్రాథమిక స్థాయిలోనే క్షయ వ్యాధిని గుర్తించాలి



**- వైద్య సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కే. వి . స్వరాజ్య లక్ష్మి**

**నాగర్కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** పిల్లల్లో ప్రాథమిక స్థాయి లోనే క్షయ వ్యాధిని గుర్తించి వెంటనే చికిత్స అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కే. వి.స్వరాజ్య లక్ష్మి తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో పిల్లల్లో క్షయ వ్యాధి గుర్తించడం మరియు చికిత్స పై ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని వైద్య %ు% ఆరోగ్య శాఖ మరియు టీబి అలర్ట్ ఇండియా ఎన్జీవో లు సంయుక్తంగా జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు చిన్నపిల్లల వైద్య నిపుణులకు, అంగన్వాడి సూపర్వైజర్లకు, సిడిపిఓ లకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, స్టాఫ్ నర్స్ లకు, ఆర్.బి.ఎస్.కె వైద్యులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ 15 సంవత్సరాలలోపు పిల్లలలో క్షయ వ్యాధి అనుకున్నంతగా గుర్తించడం లేదని మొత్తం క్షయ వ్యాధికేసులలో 11 నుండి 13% వరకు పిల్లల క్షయ వ్యాధిగ్రస్తులు ఉండాలి, కానీ 4% చిన్నారుల క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తున్నారని అన్నారు. పిల్లల్లో ప్రాథమిక స్థాయిలో క్షయ వ్యాధిని గుర్తించకపోవడం వలన వారిలో క్షయవ్యాధి తీవ్రతరం అవుతుందని జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, మెడ ప్రాంతంలో సోష రస గ్రంథులు(లింఫ్ గ్లాండ్స్ ) పెద్దగా అవ్వడం తదితర లక్షణాలు కనిపిస్తే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి పంపించాలని తెలిపారు . క్షేత్రస్థాయిలో కల వైద్య సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులు పూర్తి కాలం చికిత్స తీసుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని లేనిచో మొండి క్షయ వ్యాధిగా మారే ప్రమాదం ఉందని సిబ్బందికి సూచించారు. తదనంతరం టీబి అలర్ట్ ఇండియా స్టేట్ లెవెల్ మేనేజర్ హబ్సిబ పి పి టి ద్వారా పిల్లలు క్షయ వ్యాధిని గుర్తించే పరీక్షలు, చేయవలసిన కళ్ళే పరీక్షలు, చికిత్స విధానం గురించి తెలియజేశారు. డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ బ్లెస్సి మొండి క్షయ వ్యాధికి ఇటీవల వచ్చిన అధునాతన ( బి పాల%శీ%) చికిత్సల గురించి, మందుల దుష్ప్రభావాలు, ఈ విధంగా గుర్తించాలి , చేయవలసిన పరీక్షల గురించి, క్షయ వ్యాధిని గుర్తించడానికి ఇటీవల నూతనంగా వచ్చిన పరీక్షల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ దమయంతి, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ తారా సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ కృష్ణమోహన్ , టీబి అలర్ట్ ఇండియా ప్రతినిధులు రాఘవేందర్ ,నాయుడు, డిపిఓ రేనయ్య, సిహెచ్ఓ మిన్హాజ్, ఎస్ టి ఎస్ లు ఆరిఫ్ ఖాన్ ,శ్రీను, ముక్తార్, ఎస్ టి ఎల్ ఎస్ రాజ్ కుమార్ ప్రభుత్వ మరియు ప్రైవేటు చిన్నపిల్లల వైద్య నిపుణులు, అంగన్ వాడి సూపర్వైజర్లు, వైద్యాధికారులు, నర్సింగ్ అధికారులు పాల్గొన్నారు

# అంబాత్రయ ఆలయంలో రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలో అంబాత్రేయ క్షేత్రం శక్తిపీఠంలో ఈనెల 25 నుండి 26 వరకు తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ శ్రీఆదిత్య పరాశ్రి స్వామీజీ హాజరై విజేతలకు ట్రోఫీలను, మెడల్స్ ను అందజేశారు ఈ సందర్భం గా ఆదిత్య పరాశ్రి స్వామీజీ మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానమని ,కష్టం వచ్చినా సంతోషం వచ్చిన సమానంగా భావించాలని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయని రాష్ట్ర స్థాయి క్రీడలు మా ఆశ్రమంలో నిర్వహించినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలమును అభినందించి దీవించారు .అనంతరం రాష్ట్ర బిజెపి నాయకుడు బి కొండయ్య మాట్లాడుతూ మారుమూల గ్రామంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని, క్రీడల కొరకు పూర్తి సహకారం అందిస్తారని ఆయన తెలిపారు అదేవిధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ ఈ క్రీడలలో క్రీడా ప్రతిభను చాటిన బాలబాలికలను ఎంపిక చేసి మే నెల 9 నుండి 11 వరకు చెన్నై నగరంలో జాతీయస్థాయి పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదిత్య పరాశ్రి స్వామీజీని,బి కొండయ్యను, బి. గోపాలం ను,నిర్వాహక కార్యదర్శి రమేష్ అకుమార్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడలలో బాలుర విభాగంలో విజేతలు:- ప్రథమ స్థానం గద్వాల జిల్లా, ద్వితీయ స్థానం సంగారెడ్డి, తృతీయ స్థానం నాగర్ కర్నూల్, బాలికల విభాగమున:- ప్రథమ స్థానం కొత్తగూడెం, ద్వితీయస్తానము ఆసిఫాబాద్, తృతీయ స్తానము నాగర్ కర్నూల్ జిల్లా గెలుపొందినట్లు, అలాగే మూడు రోజులపాటు అన్నదానం చేసిన శ్రీ ఆదిత్య పరాస్ శ్రీ స్వామీజీ కి, మూడు రోజులపాటు షామియానా, స్టేజ్ సమకూర్చిన నేరేడుగామ్ రాఘవేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా డివైస్ ఓ వెంకటేష్ శెట్టి, మల్లికార్జున్ ,విష్ణు వర్ధన్ రెడ్డి, ఎన్ రాఘవేందర్, యాదయ్య, పవన్ ,శిరీష ,మంజునాథ్, కుమార్, రాజేశ్వర్గౌడ్, వర్మ, శ్రీనాథ్, గురు వయ్య, ప్రసాద్, ఆంజనేయులు, సాదిక్, 6 వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**కోస్గి మేజర్ న్యూస్:** 23 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు ఒక చోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.శుక్రవారం పట్టణంలోని ఏబీకే ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కోస్గి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో తమ అనుబంధాన్ని చాటుకున్నారు. గురువులు ఆంజనేయులు, లక్ష్మారెడ్డి, ప్రకాష్ రెడ్డి, వెంకట్ రావు, శివరాజ్, కిష్టయ్య, వేణుగోపాల్, ఆనంద్, నర్సిములు, గడ్డమీది విజయకుమార్, దశరథ్, రాంరెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులకు శాలువలు,పూలమలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని గతస్మృతులను గుర్తుచేసుకున్నారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## డీలర్లకు అవగాహన సదస్సు : ఏవో నర్మదా



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలో శనివారము రైతు వేదికనందు విత్తన ఎరువులు మరియు పురుగుమందుల డీలర్లకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పి నర్మద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీలర్లు వ్యాపారంలో తీసుకోవలసిన నిబంధనలు, జాగ్రత్తలు సూచించడం జరిగింది ముఖ్యంగా వ్యాపారానికి సంబంధించిన లైసెన్స్ కాపీలు స్టాక్ రిజిస్టర్లు , బిల్ బుక్కులు వాటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా పాటించాల్సిందిగా సూచిస్తూ రైతులకు నాణ్యమైన మరియు ధ్రువీకరించబడిన విత్తనాలు, పురుగు మందులు మాత్రమే అమ్మకాలు చేయాలని అదేవిధంగా శాఖ పరమైన నిబంధనలు పాటిస్తూ వ్యాపారం చేయాల్సిందిగా సూచిస్తూ ధ్రువీకరణ పత్రాలు మరియు ప్రమాణాలు లేని నిలువలను అమ్మినట్లయితే శాఖ పరమైన చర్యలు ఉంటాయని తెలియపరచడమైనది. ముఖ్యంగా ఎరువుల నిలువల విషయంలో తప్పనిసరిగా పాస్ మిషన్ ఉపయోగించి నిలువల యొక్క వివరాలు తెలియపరచాల్సిందిగా సూచించడం అయినది. ఈ కార్యక్రమంలో మండల విత్తన ఎరువులు మరియు పురుగుమందుల డీలర్లు అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్ కుమార్ మరియు రమేష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## జైబాపు,జైభీమ్,జైసంవిధాన్ ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధి లోని కాకర్జల్ తండా, కాకర్జల్, రంగంపల్లి,చౌదూర్,దేపల్లి,వెంకటేశ్వర తండా, జంగమయ్యపల్లి, మొరంబాయి, ధర్పల్లి, గురుకుంట గ్రామాలలో జైబాపు, జైభీమ్,జైసంవిధాన్ ప్రచారంను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానిస్తూ,రాజ్యాంగాన్ని కించపరిచేలా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు ప్రజలకు తెలియజేసేందుకు,ఈ కార్యక్రమాన్ని చేపట్టామని,పార్లమెంట్ నిండు సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను,రాజ్యాంగాన్ని కించపరిచేలా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు వెనక్కి తీసుకొని భారతి జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, దేపల్లి వెంకటేష్ గౌడ్, కారుకొండ భూపాల్ రెడ్డి,కొల్లూరు ఖాజా మైనుద్దీన్,ఏఎంసీ డైరెక్టర్ పద్మమ్మ,నవాజ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహులు,రవీందర్ రెడ్డి,రమేష్ గౌడ్,శ్రీహరి,ప్రేమ్ చంద్,నీల్యా నాయక్, కాకర్ల పహాడ్ మైనుద్దీన్, వీరాంజనేయులు, రాజశేఖర్, అమరేష్, షబ్బీర్, మండల యువత అధ్యక్షులు నీలకంఠ, కొల్లి నరసింహులు, చిర్ప సత్యం, నరేష్, ప్రభాకర్, జాను నాయక్, మచ్చేందర్ చెన్నయ్య, కృష్ణయ్య గౌడ్, బైరంపల్లి నరసింహులు, కుమ్మరి రవి, కేశవులు, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు - కౌన్సిలింగ్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** డ్రంక అండ్ డ్రైవ్ మరియు మైనర్ డ్రైవింగ్ చేసే పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, అటువంటి వారి మీద చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ ఆవరణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రారంభించిన వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు మైనర్ డ్రైవింగ్ లో పట్టుబడ్డ మైనర్లకు, వారి తల్లదండ్రులకు ప్రతి శనివారం కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని ఆయన అన్నారు. కౌన్సిలింగ్ ద్వారా వారి ప్రవర్తనను మార్చుకోవడానికి, తిరిగి బాధ్యత గల పౌరులుగా మారే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. మైనర్లు బైకు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు శిక్షలు కఠినంగా ఉంటాయని లైసెన్స్ లు సీజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఇకముందు మైనర్ డ్రైవింగ్ చేస్తూ కట్టుబడితే మైనను మరియు తల్లిదండ్రులు లేదా యజమానిని మోటార్ వాహనాల చట్టం 2019 ప్రకారం 199 ఏ ప్రకారం సంబంధిత కోర్ట్ల హాజరు పరచబడును వాహన యజమానికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 25వేల జరిమానా వరకు విధించబడతారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు సిబ్బంది, ఉన్నారు.

## అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడగొట్టి ఆయనను అవమానించింది కాంగ్రెస్ పార్టీ

### - మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్



**గద్వాల మేజర్ న్యూస్:** పట్టణంలోని డికె.బంగ్లా లో అంబేద్కర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సదస్సు (సెమినార్) బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తుంది ఒక్క బీజేపీ పార్టీ. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను ఎన్నికల్లో రెండు సార్లు ఓడించి అవమానించిందని, ప్రత్యేకంగా నెహ్రూ అంబేద్కర్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేసారని అంబేద్కర్ కు భారత రత్న పురస్కారం ఇవ్వకుండా అవమానించిందింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. పార్లమెంట్ లో అంబేద్కర్ పోటోకూడా పెట్టకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. బీజేపీ పార్టీ పూర్వపు జనసంఘ్ మద్దతుతో అంబేద్కర్ పార్లమెంట్ కుఎన్నికయ్యారు,అంబేద్కర్ కు భారత రత్న పురస్కారం ఇచ్చి గౌరవించింది బీజేపీ పార్టీ. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఆయన పోటో పెట్టింది బీజేపీ పార్టీ అంబేద్కర్ కు సంబదించిన ఐదు స్థలాలను ఆయన పుట్టిన స్థలం ,లండన్ లో ఆయన చదువుకున్న స్థలం,ఆయన మరణించిన స్థలం ఆయన చివరి రోజుల్లో గడిపిన స్థలం,ఆయన బౌద్ధమతం స్వీకరించిన, స్థలాలను పంచతీర్థాలుగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి భావిభారత పౌరులకు ఆయన చరిత్ర తెలుసుకునే విధంగా అంబేద్కర్ స్మారక చిహ్నాలు, మ్యూజియం లు ఏర్పాటు చేసింది బీజేపీ పార్టీ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీజేపీ పార్టీ ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్నికల అధికారి విద్యా సాగర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, బలిగేరా శివా రెడ్డి,ఈ కార్యక్రమ జిల్లా ఇంచార్జి ఆంజనేయులు ,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,దేవా దాస్ ,కుమ్మరి శ్రీను, కేకే రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## సైబర్ బాధితులను కాపాడే గోల్డెన్ హవర్... - మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** సైబర్? క్రైంలో గోల్డెన్? అవర్ సైబర్? నేరం జరిగిన మొదటి గంట సమయమే గోల్డెన్? అవర్ మొదటి గంటలోపు ఫిర్యాదు చేస్తే పూర్తి డబ్బు స్వాధీనం చేసుకోవచ్చని మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. సైబర్ నేరానికి గురైన బాధితులు వీలైనంత త్వరగా ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యం. దీనిని 'గోల్డెన్ అవర్' అంటారు. సైబర్ నేరం జరిగిన గంటలోపు ఫిర్యాదు చేస్తే, పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. పోలీసులు నేరానికి పాల్పడిన వారిని త్వరగా గుర్తించి, బాధితులకు నష్టం వాటిల్లకుండా చూడవచ్చు మనీ తెలిపారు. సైబర్ క్రైమ్ బాధితులు గోల్డెన్ హవర్ లో ఫిర్యాదు చేయాలి. సైబర్ క్రైమ్ అరికట్టడానికి అప్రమత్తతే ప్రధాన అస్త్రం ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బెట్టింగ్ ఫ్రాడ్ సోషల్ మీడియా ఫ్రాడ్ డిజిటల్ అరెస్ట్ ఇలాంటి పద్ధతులను వినియోగిస్తున్న సైబర్ నేరగాళ్లు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో ఫేక్‌ఆప్స్‌ల నందు ఇన్వెస్ట్మెంట్లలో డబ్బులు జమ చేసి మోసపోతున్నారని గ్రహించాలని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా నందు గత వారం రోజుల్లో 29 సైబర్ క్రైమ్ నేరాలు నమోదు కాగా 20 కేసులు ఆర్థిక నేరాలు 9 కేసులు ఆర్థికేతర కేసులు నమోదైనవి అందులో కొన్ని కేసుల వివరాలు. ఆన్‌లైన్ లోన్ మోసం మహబూబ్ నగర్ రూరల్ %ూూ% పరిధిలో అజ్ఞాత నంబర్ నుండి కాల్ చేసి తనను ఇండియాబుల్స్ లోన్ ఎగ్జిక్యూటివ్‌గా చెప్పుకుని, రుణ ఆమోదానికి ఫీజు పేరుతో బాధితుని వద్ద 1,60,654/- డబ్బు వసూలు చేశారు. మరిన్ని డిమాండ్లు రావడంతో బాధితుడు 1930 నంబర్‌కు ఫిర్యాదు చేశారను తెలిపారు.

## నూతన సాంకేతిక వ్యవస్థ ను పై అవగాహన కలిగి ఉండాలి - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నూతన సాంకేతిక వ్యవస్థను ఉపయోగించుకుని నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి,ప్రజలకు పారదర్శకంగాసేవలందించాలనీపెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, వేసవికాలంలో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, నకిలీ విత్తనాల పై నిఘా ఏర్పాటు చేయాలనీ నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అధికారులకు సూచించారుశనివారం ఉందయం జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు అధికారులు, స్టేషన్ రైటర్స్, టెక్ టీమ్ ఆపరేటర్స్ తో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పోలీస్ శాఖలు నూతన అప్లికేషన్స్ వస్తున్నందున నూతన సాంకేతిక వ్యవస్థపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి కొత్త కొత్త యాప్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. జిల్లాలో నమోదైన ప్రతి కేసును ఆన్లైన్లో సి సి టి ఎన్ ఎస్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. నూతన టెక్నాలజీతో తయారుచేసిన సిసిటిఎన్ ఎస్ 2.0 వెర్షన్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో నేరాల నియంత్రణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను ఎస్పి గారు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకు అధికారులు సమర్థవంతంగా కోర్టు డ్యూటీ అధికారులతో, న్యాయ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయా లని పేర్కొన్నారు. పోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేయాలి అని అన్నారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చే ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకొని ఫిర్యాదులను పెండింగ్లో లేకుండా చూడాలని ఒకవేళ పెండింగ్ ఉంటే ఎందువల్ల పెండింగ్ ఉంది ఉన్న సమాచారాన్ని వాళ్లకు తెలియపరచాలని తెలిపారు. నీతి నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని ఎస్పీ తెలిపారు. నకిలీ విత్తనాలపై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సంబంధిత అధికారులతో సమన్వయం కలిగి ఉండి రోడ్డు ప్రమాదం నివారించడానికి కృషి చేయాలన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టంతో లబ్ధిదారులకు న్యాయం చేకూరుతుంది



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డికె. అరుణ హాజరై మాట్లాడుతూ ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లు ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయిందని అన్నారు. ఈ బిల్లుతో ఇప్పుడు సామజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి ప్రవేశస్తున్నామని,ప్రతీ పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముస్లిం నిరుపేదలకు న్యాయం చేసేందుకు ఏర్పడిన ధార్మిక సంస్థనే వక్ఫ్ చట్టం. వక్ఫ్ చట్టం ఏర్పాటు లక్ష్యం వందల ఏళ్ళు గడిచినా నెరవేరలేదు. ఈ వక్ఫ్ బిల్లు క్రమబద్ధీకరించడం తో భవిష్యత్ లో ముస్లిం సమాజానికి యోగకరమైన ఆర్థిక సమాజానికి ప్రగతికి,ఉపయోపడుతాయని దీని వలన ముస్లిం సమాజానికి ఆర్థికంగా లబ్ధిచేకూరుతుంది. కానీ ఈ ఆస్తుల వల్ల ఏఒక్క పేద ముస్లింలకు న్యాయం జరగలేదు. కొందరు ముస్లిం పెద్దల కబంద హస్తాల్లో బంధీ అయిపొయింది. నిరుపేద ముస్లిం లకు న్యాయం చేస్తాం అంటుంటే కాంగ్రెస్ తో కలిపి ధర్నాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి ,మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సబ్యులు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి , బలిగేరా శివారెడ్డి, విద్యా సాగర్ రెడ్డి,జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, నాగేశ్వర్ రెడ్డి, మైనార్టీ మోర్చా నాయకులు మోహిద్ ఖాన్, తదితరులు ఉన్నారు.

## ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన



**అమరచింత, మేజర్ న్యూస్:** కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో మృతి చెందిన అమరులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తూ శనివారం రాత్రి 7:30 గంటలకు అమరచింత మున్సిపాలిటీలో ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేశారు. పట్టణంలోని జామా మసీదు నుంచి ముస్లింలు కొవ్వొత్తులతో పాత బస్టాండ్ వరకు అమరులకు నివాళులర్పిస్తూ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ముస్లిం కమిటీ నాయకులు అయూబ్ ఖాన్, తౌఫిక్, పాషా లు మాట్లాడుతూ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ 30 మందిని బలిగొన్న ఉగ్రమూకలను కఠినంగా ఉరితీయాలని కేంద్ర ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు. భారతదేశంలో ఉగ్రవాదం లేకుండా చేయాలని కోరారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ప్రపంచ మానవాళికి నష్టం కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకొని ఆ ఉగ్రమూకలను కఠినంగా ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ నాయకులు అశ్రు, కాశీం, మహమూద్, నిస్సార్, అక్బర్, ఇమ్రాన్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**వంగూరు మేజర్ న్యూస్ :** శ్రీశైలం హైదరాబాద్ నెహ్రూ 765 జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలములో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం దిండి మండలం నగర దుబ్బ తండా కు చెందిన కరంతోడు రామకోటి (60) తన మోటార్ సైకిల్ పై కల్వకుర్తి కి వెళుతుండగా వంగూరు గేట్ సమీపాన ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహేందర్ తెలిపారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి : నాగం తిరుపతి రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఆదివారం వరంగల్ లో జరగపోయే బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభకు వనపర్తి జిల్లా నుంచి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి సభ ను జయప్రదం చేయాలి అని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు నాగం తిరుపతి రెడ్డి పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా నాగం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఆదివారం జరుపబోయే సభతో బి.ఆర్.ఎస్ పార్టీ రాజకీయ పెనుమార్పులకు నాంది పలుకుతుంది. ప్రజలు కూడా ఉప్పెనలా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వనపర్తి జిల్లాలో కె ఏల్ ఐ కాల్వ ల ద్వారా నీరు ఇచ్చి బిడు భూములను సస్యాశ్యామలం చేసింది బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడేనని, రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18నెలలే అయినా వారి పాలనా పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి,ఆగ్రహం వెలిబుచ్చుతు న్నారని, అభివృద్ధి లొ ఉన్న రాష్టం కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమన చర్యల వల్ల అభివృద్ధి లొ వెనకపడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజలు రాష్టంలో మళ్ళీ కె.సి.ఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని, వారి దిశ నిర్దేశం కోసం తెలంగాణ రాష్ట్ర యావత్తు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.అందుకే ఈ రాజాతోత్సవ సభలొ అందరూ పాల్గొని చేతకాని ప్రభుత్వం కు నిరసన తెలుపుతూ ఈ ప్రభుత్వం దిగిపోయి ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే విదంగా చేసేలా సభను విజయవంతం చేయాలి అని చెప్పారు.

## వికలాంగుల సమస్యలపై వనపర్తి డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన మల్లెపు నరసింహ



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి %చీూ=ఇ% జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి బస్టాండ్ ఆవరణలో ప్లాట్ఫారం దగ్గర వికలాంగులు ఆవరణలోకి ప్రవేశించడానికి, దిగడానికి వీలుగా ర్యాంపులు ఏర్పాటు చేయాలని అంతేకాకుండా తీవ్ర వికలత్వం కలిగిన వారికి వీల్ చైర్ ఏర్పాటు చేయాలని మరియు ఆర్టీసీ బస్సులో వికలాంగులకు కేటాయించిన సీట్లలో వారికి మాత్రమే అవకాశం కల్పించాలని వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ సమస్యను మా దృష్టికి తెచ్చినందుకు తప్పకుండా అమలు చేస్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వనపర్తి %చీూ=ఇ% జిల్లా కార్యదర్శి మల్లెపు నరసింహ మరియు జిల్లా మహిళా వికలాంగుల విభాగం కన్వీనర్ పి భాగ్యలక్ష్మి మరియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్ మంగమ్మ పార్వతమ్మ గార్లు పాల్గొనడం జరిగింది. వీరితోపాటు సామాజిక స్పృహ కలిగినటువంటి మల్లెపు నాగరాజు, పానుగంటి కుమార్ గారు, మీరిగిళ్ళ బాలరాజు గారు పాల్గొన్నారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇల్లు ఇంకేంటి సర్వేలో ఎంపీడీవో చంద్రశేఖర్



**లింగాల, మేజర్ న్యూస్:** అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికల్లో భాగంగా శనివారం లింగాల, మగ్దాంపూర్ గ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం అర్హుల జాబితాను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఈ శ్రీనివాసులు,యంపివో సురేందర్, కార్యదర్శి రామమకృష్ణ, లింగాల కారొబార్లు బాలు, శ్రీశైలం,శేషు పాల్గొన్నారు.

## రేపు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు తహశీల్దార్ వెంకటేష్



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం 2025 పై సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ వెంకటేష్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం ఉదయం 9 గంటలకు భూభారతి పై అవగాహన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరు కానున్నారని తెలిపారు. కావున మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు,రైతులు ప్రజాప్రతినిధులు ఈ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

## జెపిని కలిసి కట్టుగా పటిష్టం చేయాలి బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** అందరం కలిసికట్టుగా పని చేసి బిజెపిని బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు దక్కించుకోనీ పట్టు సాధించాలనీ బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ అన్నారు.శనివారం జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ ను నారాయణపేట పట్టణంలోని ఆయన నివాసంలో ఉమ్మడి మాగనూరు మండలం బి జె వై ఎం నాయకులు త్రివిక్రమ్ ఆదర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సత్య యాదవ్ మాట్లాడుతూ రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేస్తూ విజయం సాధించాలని అన్నారు..నరేంద్రమోడీ పనితీరుని చూసి ప్రజలు బిజెపినీఆదరిస్తున్నారని అన్నారు. మనం ప్రజలకు చెరువ అయ్యి ప్రజల మన్నన పొందేందుకు అందరం కృషి చేయా లని కోరారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాకు నూతన జిల్లా జడ్జి గా వచ్చిన బోయ శ్రీనివాసులు ని శనివారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, డీఎస్పీ ఎన్ లింగయ్య కోర్టు కార్యాల యం లో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు కేలండర్ నెంబర్, కేసు ట్రయల్స్ లోక్ అదాలత్ నిర్వహణ, కేసులలో నేరస్తు లకు శిక్షల అమలు తదితర అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని న్యాయమూర్తి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఓబీసీమోర్చా రాష్ట్ర నాయకులు కే.శ్రీనివాసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ కుండా నిర్వీర్యం చేసిందని ఓబీసీమోర్చా రాష్ట్ర నాయకు లు కెంచెశ్రీనివాసులు ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడి సమస్యలు పేరుకుపోయనీ అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత రావడంతో ఎన్నికలు నిర్వహిస్తే ఒడిపోతా మన్న భయంతో బిసి కుల గణన పేరుతో ఎన్నికల వాయిదాకు కుట్ర పన్నిందని అన్నారు.ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని విమర్శించారు.మొదట చేపట్టిన గణనలో ముస్లిం మైనార్టీల సంఖ్య ఎలా తగ్గిందని,క్రైస్తవులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. దీనిని బట్టి చూస్తే ఈ ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేం దుకుభయపడుతున్నదని తేటతెల్లం అవుతున్నదని అన్నారు.ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ కు పరాభవం తప్పదని హెచ్చరిం చారు.బిజెపి గెలుపు ఖాయ మని ధీమా వ్యక్తంచేశారు.

## అదృశ్యమైన వ్యక్తి బావిలో పడిమృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** చాకలి పల్లి గ్రామానికి చెందిన రాకాసి ధర్మారెడ్డి అదృశ్యమై వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు ఈనెల 22వ తేదీన సాయంత్రం ఇంట్లో నుండి వెళ్లి బస్టాండ్ దగ్గరకి వెళ్లి వస్తానని చెప్పి ఇంటికి తిరిగిరాలేదు దీంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు అయితే శనివారం ఉదయం తన వ్యవసాయ బావిలో పడి మృతి చెంది పైకి తేలడంతో కుటుంబ సభ్యులు గుర్తించి పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి డాక్టర్ ను తీసుకువెళ్లి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వ మిగులు స్థలం అక్రమంగా కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### బిజెపి మరికల్ గ్రామ నాయకుడు ల్యాబ్ నరసింహ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని దళిత వాడలో ప్రభుత్వ స్థలంను మరికల్ గ్రామానికి చెందిన కొందరు అక్రమంగా కబ్జాల గురి చేస్తున్నారని బిజెపి గ్రామ నాయకుడు ల్యాబ్ నరసింహ మరికల్ డిప్యూటీ తాసిల్దార్ కు మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేశారు.అనంతరం మరికల్ లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత 40 సంవత్సరాల కిందట కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రభుత్వ స్థలమును మిగులు స్థలమును కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసుకుని రాళ్లు పాతడం జరిగింది. ఇదేమని ప్రశ్నిస్తే మమ్మల్ని బెదిరిస్తున్నారని ఆయన తెలిపారు. అమ్మడానికి వీరికి ఈ అధికారం ఉందని ఆయన ప్రశ్నించారు. మిగులు స్థలంలో గజానికి 4000 రూపాయల చొప్పున అమ్ముతున్నారని ఆయన ఆరోపించారు.ప్లాట్లు తీసుకునేవారు ముందుగానే లక్ష రూపాయలు కూడా ఇవ్వడం జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ మిగులు స్థలం అమ్ముతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన నారాయణపేట జిల్లా కలెక్టర్ కోరారు. లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ చౌరస్తాలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## ప్రతీ రైతు భూ భారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి..



**గుండుమాల్ మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రతీ రైతు భూ భారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన అవగాహన సదస్సులలో భాగంగా శనివారం కొత్తపల్లి,గుండుమాల్ మండల కేంద్రాలలో రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి జనవరిలో రూపొందించగా, ఈ నెల 14 న సీఎం రేవంత్ రెడ్డి చట్టాన్ని అమలులోకి తెచ్చారని, కేవలం మూడు నెలల లోపే రూల్స్ ను కూడా తీసుకువచ్చారని ఆమె తెలిపారు. ఈసందర్బంగా జరిగిన సదస్సులలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, కోస్గి సింగిల్ విండో అధ్యక్షులు భీమ్ రెడ్డి, కొత్తపల్లి, గుండుమల్ తహసిల్దారులు జయరాములు, భాస్కర స్వామి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏవో రేష్మా రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న డిడబ్ల్యుఓ ను సస్పెండ్ చేయాలి -బాల్ రామ్ సిఐటియు జిల్లా కార్యదర్శి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డిడబ్ల్యూ ఓ గా విధులు నిర్వహిస్తూ అవినీతికి పాల్పడి నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జయ బాయిని విధుల నుండి సస్పెన్షన్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. శనివారం రోజు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదవిని అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు అలవాటుపడ్డ డిడబ్ల్యూఓ జయ బాయిపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అట్లాంటి అవినీతి అధికారిని నారాయణపేట ఐసిడిఎస్ సిడిపిఓగా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నది కనుక అవినీతి అధికారిని ఐసిడిఎస్ కమిషనరేట్ హైదరాబాద్ కు అటాచ్ చేయాలని కోరారు.

## బరోసా కేంద్రము సందర్శించిన ఎస్.రవి కుమార్ 1వ అదనపు జిల్లా జడ్జి



**గద్వాల మేజర్ న్యూస్:** ఎస్.రవి కుమార్ 1వ అదనపు జిల్లా జడ్జి గద్వాల జిల్లా కేంద్రంలోని బరోసా కేంద్రము సందర్శించారు. అందులో భాగంగా పోక్సో కేసు బాధిత మహిళలకు బరోసా కేంద్రము అందిస్తున్న సైకలాజికల్, వైద్య, న్యాయ సేవలను, కేంద్రము పనితీరు ను సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భరోసా సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి -ఎంపీ డీకే అరుణ



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో ఒప్పంద అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావంగా శనివారం స్థానిక ఎంపీడీకే అరుణ దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని ప్రకటించారు. ఎంపీ అరుణ మాట్లాడుతూ, ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టిన విధంగా యూనివర్సిటీలో పనిచేసే ఒప్పందాధ్యాపకుల అందరిని క్రమబద్ధీకరించాలని, జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, యూనివర్సిటీలో ప్రారంభం నుంచి పనిచేసిన ఒప్పంద అధ్యాపకులకు న్యాయం జరిగిన తర్వాతే మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్‌కి వెళ్లాలని, హక్కుల కోసం ఉద్యమించే అధ్యాపకులను అతి దారుణంగా హింసించి పోలీస్ స్టేషన్ కు తరలించి హక్కులను కాల రాయడం తగదని, సెట్టు నెట్టు పిహెచ్డి అర్హత ఉన్న అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని, భారతీయ జనతా పార్టీ ఒప్పంద అధ్యాపకుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, వీళ్ళ క్రమబద్ధీకరణ విషయంలో యూజీసీ నుంచి ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ముందుకొస్తే యూజీసీ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో డా భూమయ్య, డా శ్రీధర్ రెడ్డి, డా వేణు, డా ఈశ్వర్ కుమార్, డాక్టర్ పర్వతాలు డాక్టర్ డాక్టర్ రవికుమార్, డాక్టర్ సోమేశ్వర్ డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ ప్రదీప్ డాక్టర్ సిలాస్ డాక్టర్ జ్ఞానేశ్వర్ డాక్టర్ శివకుమార్ సింగ్ సత్యనారాయణ, కురుమూర్తి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి డాక్టర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## భారత్ సమ్మిట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌లో శనివారం నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పాల్గొన్నారు భారత్ సమ్మిట్ ఒక అంతర్జాతీయ వేదిక. ఇందులో 100కి పైగా దేశాల నుండి 450 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. అహింస, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి కాంగ్రెస్ సిద్ధాంతాలపై దృష్టి సారించి, ప్రపంచ సమస్యలపై ఈ వేదికగా చర్చలు జరగనున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించేలా ఈ సమ్మిట్ రూపొందించబడింది. ఇందులో సమాచార వాస్తవాలు, యువత రాజకీయాల్లో పాత్ర, నూతన ప్రపంచ కూటములు, వాతావరణ న్యాయం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. తెలంగాణ ప్రభుత్వం తన అభివృద్ధిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి చాటి చెప్పనుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, వివిధ హోదాల్లో ఉన్న చైర్మన్ లు, వివిధ రాష్ట్రాలకు సంభందించిన కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నాయకులు పాల్గొనడం జరిగింది.

## హోటలల్లో జిల్లా ఫుడ్ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్ తనిఖీలు



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట పట్టణంలోని హోటల్ పరివార్, హోటల్ తాజ్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ లను శనివారం ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్ తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక హోటల్ లో ఎలుక వచ్చిందనే పిర్యాదు మీద విచారణ చేసి మరియు నిర్ధారించి చట్టపరంగా కేస్ ను రిజిస్టర్ చేయబడుతుందని. అలాగే శాంపిల్స్ ను సేకరించి లాబ్ కి పంపించడం జరుగుతుందని.ఇందులో ఏమన్నా కల్తీ జరిగితే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి మార్కులతో రావుస్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

### - ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులు - ప్రిన్సిపల్ ఈ.రాంకుమార్




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో వనపర్తి జిల్లా రావుస్ కళాశాల ప్రభంజనం సృష్టించారు. వనపర్తి జిల్లాకు చెందిన రావుస్ కళాశాల విద్యార్థులు మంచి క్రమశిక్షణ ప్రతిభను కనబరిచి రాష్ట్రంలోనే ఉత్తమ మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఈ రామ్ కుమార్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి ఎంపీసీ చెందిన విద్యార్థులు సంతోష్ నాయుడు మార్కులు 468, 467 మార్కులు ఎం అక్షయ, రైన్నా బేగం, 466 మార్కులు ఎం హర్షిత శ్రీ, ఏ రాకేష్, బైపిసి విభాగం లో 435 మార్కులు టి.రాధా, కె దేవిక, 434 మార్కులు బి గోవిందం, 433 మార్కులు గీతాంజలి, సిఇసి విభాగం లో 483 మార్కులు ఎండి షారుక్ ఖాన్, ఎం ఇ సి విభాగం లో 487 మార్కులు ఐషా బేగం, 484 మార్కులు కీర్తన, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగం లో 994 మార్కులు సందడి మాధవి, 991 మార్కులు కె. హర్ష వర్ధన్, 990 మార్కులు బోధని గాయత్రి, బైపిసి విభాగం లో 990 మార్కులు వై .మనీషా, సీఈసీ విభాగం లో 929 మార్కులు మూల రాళ్ల రవి, ఎంఎసి విభాగం లో 910 మార్కులు గుర్రాల నందిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పలువురి తో అభినందనలు పొందారు. ఈ కార్యక్రమం లో కళాశాల యజమాన్య సభ్యులు శ్రీనివాసులు శ్రీనివాస్ అమరేందర్ రెడ్డి రమేష్ రెడ్డి అధ్యాపకు బృందం విద్యార్థులను అభినందనలు తెలియజేశారు.

## రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం బుద్దారం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రైతులకోసం అమలు చేస్తుందని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు రుణమాఫీ, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు ఉన్నతికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకే ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసి, రైతులను రుణ విముక్తులను చేశామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, కృష్ణయ్య యాదవ్, కె.లక్ష్మన్, రమేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రశాంత్ పాల్గొన్నారు

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్




**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్:** మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పీ డి. జానకి, మార్గదర్శనంలో మహబూబ్ నగర్ రూరల్ పోలీసులు బస్ స్టేషన్ రైల్వే స్టేషన్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివిటిపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఒక అనుమానాస్పద వ్యక్తి అమోల్ రాందాస్ పవర్ అలియాస్ అమోల్ రాందాస్ షిండే వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి కూలీ నివాసం సోలాపూర్ జిల్లా మహారాష్ట్ర రాష్ట్ర పట్టుబడ్డాడు వివరాల్లోకి వెళ్తే, అమోల్ రాందాస్ పవర్ వద్ద నుంచి గోల్డ్ చైన్‌లు, గోల్డ్ బిస్కెట్‌లు, గోల్డ్ రింగ్స్ కలిపి సుమారు 25 తులాల 9 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా దొంగతనానికి ఉపయోగించిన కట్టర్ ఐరన్ రాడ్ మొబైల్ ఫోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నేరస్తుడు విచారణలో గత ఆరు నెలల కాలంలో మహబూబ్ నగర్ పట్టణం పరిధిలో రాత్రి వేళ 13 ఇళ్ల దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడు. ఇతడు తన మిత్రులు సచిన్, ఆకాష్ బట్, ఆకాశ్ తదితరులతో కలిసి మహబూబ్ నగర్ రూరల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలు చేసినట్లు తెలిపాడు. అమోల్ గత 25 సంవత్సరాలుగా వివిధ రాష్ట్రాలలో రైల్వే దకాయితీలు, రాబరీలు, ఇంటి దొంగతనాల వంటి నేరాలలో పాలుపంచుకొని పలుమార్లు అరెస్టయి జైలు శిక్ష అనుభవించాడు. ఇతని మీద సుమారు 50-100 నేరాలు వివిధ రాష్ట్రాలలో నమోదైనట్లు గుర్తించబడినది. ప్రస్తుతం అతనిపై కొన్ని వారంట్లు కూడా ఉన్నట్లు సమాచారం. జైలు నుండి విడుదలైన తర్వాత ఇతడు మహీంద్రా %శఖ౦, ౧౨బఅఝఱ, ఱ%20 కార్లను కొనుగోలు చేసి వాటి నంబర్లు తొలగించి, మొబైల్లను స్విచ్ ఆఫ్ చేసి గుంపుగా కలిసి ఇతర రాష్ట్రాలలో కూడా దొంగతనాలు చేస్తూ పోలీసులకు ఎస్కేప్ అవుతున్నట్లు విచారణలో వెల్లడించారు. శనివారం అతడు మహబూబ్ నగర్ జడ్చర్ల ప్రాంతాలలో దొంగతనపు బంగారం అమ్మడానికి ప్రయత్నిస్తుండగా, పోలీసుల చురుకైన చర్యతో పట్టుబడ్డాడు. మిగతా నేరస్తులు పరారీలో ఉన్నారు, వారిని పట్టుకునే చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జిల్లా పోలీసులు ప్రజలకు హెచ్చరిక ఇస్తూ, అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద చలనం గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. ఈ కేసు నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీ నాయక్, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ నాగరాజు, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్, నవాబ్పేట్ ఎస్.ఐ విక్రమ్, రూరల్ ఎస్.ఐ 2 చంద్ర మోహన్, పిసి లింబ్యా నాయక్, రఘు, మహేందర్, శ్రీనివాస్, వెంకటేష్, బాలచంద్రుడు, రఘు, గోపాల్, టెక్నికల్ టీం రియాజ్ అహ్మద్, ప్రవీణ్, రవి, శ్రీనివాసులు, నిరంజన్ వీరందరినీ మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి అభినందించారు.

## కనీస అవసరాలు లేని వరి కొనుగోలు కేంద్రాలు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చీమనకుంటపల్లి, అంకూరు, వెంకటాపురం పలు గ్రామాలలోని వరి కొనుగోలు కేంద్రాలలో కనీస అవసరాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. సింగిల్ విండో , ఐకెపి ఆధ్వర్యంలో ని వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు సేమియాల్ లేక ఎండలో వరి ధాన్యం ఆరబెడుతున్న రైతులు నిలువ నీడ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు కొన్ని వరి కొనుగోలు కేంద్రాల దగ్గర ఉన్న చెట్ల కింద సేద తీరుకున్నారు. వరి కొనుగోలు కేంద్రాల దగ్గర మంచినీరు సౌకర్యం లేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించే ఐకెపి సెంటర్లు సింగల్ విండో కేంద్రాలు మంచినీరు సేమియాలు తప్పనిసరిగా నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757